ప్రజా విశ్వంభర
V3 NEWS లక్ష్యం సమాజహితం

# ఫ్యూచర్ సిటీ గురించి తర్వాత.. ముందు నీ ఫ్యూచర్ చూస్కో




**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:**
అన్ని వర్గాలను మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు అనుచరుల కోసం పేదవాళ్ల భూములను అరాచకంగా గుంజుకుంటున్న రేవంత్ రెడ్డి, తెలంగాణ చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డిని చీత్కరించే రోజులు తప్పకుండా వస్తాయన్నారు. రేవంత్ రెడ్డి పదవి దిగిపోయిన తర్వాత కనీసం పలకరించే నాథుడు కూడా ఉండడని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఆ విషయం మర్చిపోయి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలు ఖచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. ఈరోజు మున్సిపల్ ఎన్నికల అనంతరం దాదాపు రెండు నెలల పాటు అన్ని రకాల అన్యాయాలు, అక్రమాలు చేసిన తర్వాత ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ సమితి గులాబీ జెండా ఎగిరిందన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వాళ్లు గెలిచిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ అక్రమంగా చైర్మన్ పదవులను తీసుకునేందుకు అనేక దురాగతాలకు పాల్పడిందని, అయితే చివరికి న్యాయం గెలిచిందని కేటీఆర్ అన్నారు.

**ఫార్మాసిటీ పేరుతో సీఎం రేవంత్ భూ దందా..**

శనివారం ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేటీఆర్, తాజాగా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన చైర్‌పర్సన్, కౌన్సిలర్లను, సర్పంచ్‌లను సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే అరాచకాలను ఎదుర్కొని బలంగా నిలబడిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి కుమారుడు, పార్టీ యువ నాయకుడు ప్రశాంత్ రెడ్డిని ప్రత్యేకంగా కేటీఆర్ అభినందించారు. మంచి నాయకత్వం, మొండితనం ఉన్న నాయకత్వం ఉంటే ఖచ్చితంగా ప్రజలు ఆదరిస్తారని ప్రశాంత్ ఈ ఎన్నికల్లో సాధించిన విజయం నిరూపించిందన్నారు. ఇక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మా సిటీ పేరుతో భూముల దందా చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం సేకరించిన 14,000 ఎకరాల ఫార్మా సిటీ భూములను తిరిగి రైతన్నలకు ఇస్తామని చెప్పి వారితో ఓట్లు వేయించుకొని, ఇప్పుడు ఫోర్త్ సిటీ పేరుతో మోసం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఒకవైపు కోర్టులో ఫార్మా సిటీ ఉందని చెబుతూ, బయటకు వచ్చి అవే భూముల్లో ఫోర్త్ సిటీ కడతామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుందన్నారు. ఆనాడు ఫార్మా సిటీ భూముల్లో అప్పటి సీఎల్పీ నాయకుడిగా ఉన్న భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా మిగిలిన మేధావులు పాదయాత్ర చేసి, "మాకు ఓటు వేస్తే మీ భూములు మీకు తిరిగి అప్పజెపుతాం" అని హామీ ఇచ్చారని, రెండున్నర సంవత్సరాల తర్వాత మరో 16,000 ఎకరాల అదనపు భూమిని రైతుల నుంచి గుంజుకొని ఫోర్త్ సిటీని, భారత్ ఫ్యూచర్ సిటీని కడతానని నాటకాలు ఆడుతున్నారన్నారు. కేవలం తన అనుచరులకు, తన కుటుంబ సభ్యులు సోదరులకి భూములు కట్టబెట్టడం కోసమే ఈ ఫ్యూచర్ సిటీ డ్రామాను రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ తెరలేపిందన్నారు.

**ఆ తెలివి రేవంత్ రెడ్డికి లేదు..**

ఉన్న సిటీనేపట్టించుకునే తెలివి రేవంత్‌రెడ్డికి లేదు. ఉన్న సిటీలో దోమలు కుట్టి జనం చనిపోతుంటే పట్టించుకునే పరిస్థితి లేదు, అలాంటిది ఫ్యూచర్ సిటీ కడతానని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. ఫ్యూచరే లేని నాయకుడు మళ్లీ ఫ్యూచర్ సిటీ కడతా అంటే ప్రజలు నవ్వుతున్నారన్నారు. గత ప్రభుత్వం కోహెడలో 178 ఎకరాల భారీ విస్తీర్ణంలో అతిపెద్ద పండ్ల మార్కెట్ కడతామని అంటే, వాటిని మళ్ళీఇప్పుడు రాచకొండగుట్టలకో, రామోజీ ఫిలిం సిటీ అవతలకో పోవాలని చెప్పి ప్రభుత్వం చెబుతుందన్నారు. ఈ ఉన్న 178 ఎకరాలను అమ్ముకునేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఒకప్పుడు నిషేధిత భూముల జాబితాను తగ్గించి భూమి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత 16 లక్షలు ఉన్న నిషేధిత భూముల సంఖ్యను కోటి ఎకరాలకు పెంచి, అందరినీ బ్లాక్ మెయిల్ చేస్తూ భూముల దందా చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఈ నిషేధిత జాబితాను అడ్డుపెట్టుకొని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కలెక్టర్లకు ఫోన్లు చేసి ప్రజలను ఇబ్బందులు పెడుతూభూముల దందా సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారన్నారు.

**వారి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది..**

ఇక ఇబ్రహీంపట్నం స్థానిక ఎమ్మెల్యే అవినీతి గురించి, అరాచకాల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. హోటళ్ల నుంచి, బార్ల నుంచి, క్రషర్ల నుంచి ప్రతి ఒక్కరి నుంచి అడ్డగోలుగా నెలకి ఇంత చొప్పున రేటు నిర్ణయించి వసూలు చేస్తున్న అరాచకాలను కేటీఆర్ ప్రస్తావించారు. ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా రేవంత్ రెడ్డి లాంటి అరాచక శక్తిని ఎదుర్కొని, అక్రమ కేసులను ఎదుర్కొని పార్టీ వెంటనే నిలబడి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్న ప్రతి ఒక్క నాయకుడికి, మున్సిపల్ కౌన్సిలర్‌కి పేరు పేరునా ధన్యవాదాలు చెబుతున్నానని కేటీఆర్ తెలిపారు. రెండున్నర సంవత్సరాల పాటు మన పార్టీకి ఉన్న కష్టకాలం పోయిందని, త్వరలోనే రాష్ట్రానికి మంచి రోజులు రాబోతున్నాయన్నారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు లొంగి అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని, రానున్న గవర్నమెంట్లో వారందరినీ గుర్తుంచుకొని మరీ తగిన విధంగా శిక్షిస్తామన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల కోసం పని చేయాలని కేటీఆర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పూలేకు భారతరత్న పురస్కారం కేంద్రం ప్రకటించాలి : ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



విశ్వంభర, తెలంగాణ బ్యూరో : పూలే జయంతి వేడుకలు తెలంగాణ భవన్?లో ఘనంగా నిర్వహించారు. పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలేకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా, జనాభాలో సగభాగం ఉన్న మహిళల విద్యా వికాసం, సమ సమాజం కోసం అహర్నిశలు కృషి సల్పిన మహనీయులు పూలేకు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించాల్సిందిగా పార్లమెంట్ వేదికగా తాను పోరాడుతానన్నారు. పూలేకు భారతరత్న ప్రకటించడం గౌరవంగా, సముచితంగా ఉంటుందన్నారు. జనాభాలో సగం భాగం ఉన్న మహిళలు కూడా చదువుకోవాలని, తద్వారా కుటుంబాలు, దేశం పురోభివృద్ధి చెందుతుందని, అందుకోసం కృషి చేసిన పూలే దార్శనికులని కొనియాడారు. ఆ మహాత్ముని స్ఫూర్తితో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మహానేత కేసీఆర్ అసెంబ్లీ మొట్టమొదటి సమావేశాలలోనే చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు జరగాలంటూ తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేశారని గుర్తు చేశారు. ఈ రిజర్వేషన్స్ అమలు కోసం ఈనెల 16,17,18 వ తేదీలలో పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి బీఆర్ఎస్ పక్ష నేత మధుసూదనాచారి,మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు నేడే..

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:**
తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆదివారం ఉదయం 11గంటలకు విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ఈ ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయాలని ఇంటర్ బోర్డు అధికారులు ప్రయత్నించినట్లు వార్తలు వచ్చినప్పటికీ.. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ప్రభుత్వ కార్యదర్శి (విద్యాశాఖ) యోగితా రాణా ఇంటర్ బోర్డు కార్యాలయంలో విడుదల చేయనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. www.eenadu.net, https://tgbie.cgg.gov.in/ వెబ్‌సైట్‌లలో విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే రిజల్ట్స్‌ని పొందొచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్‌ని నేరుగా తమ వాట్సప్ ద్వారా (స్త్ర ఙఅవతీ తీవంబశ్రీం ఙఅ ష్ట్రబ్ఝుజూజూ) నేరుగా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఫలితాల కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. వాట్సప్‌లోనే పొందేలా ఏర్పాటు చేసింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని 'ఏఱ' అని మెసేజ్ చేసి 'దీ×జు జుఙఝఎ =వంబశ్రీ' అని టైప్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

# సమాజం కోసం కృషి చేసిన గొప్ప మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే :నిర్మలా జగ్గారెడ్డి
## మహిళల విద్య కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే : కలెక్టర్ ప్రావీణ్య



**విశ్వంభర, సంగారెడ్డి:** మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు సంగారెడ్డి లో ఘనంగా జరిగాయి. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన ఉన్న జ్యోతి రావు పూలే విగ్రహానికి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంగారెడ్డి కొత్త బస్టాండ్ సమీపంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంతానం, సంపాదన ముఖ్యం కాదు సమాజమే తనకు ముఖ్యమని మహనీయుడు జ్యోతి రావు పూలే ఈ సమాజం లోని సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నరంటే అందుకు మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన కృషే కారణమని, మహిళ ల విద్య కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని ఆయన ఆశయాలను మనం అందరం ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మహిళా విద్య కోసం మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన కృషి ని ఈ సమాజం మరువదన్నారు. వింతతు పునర్వివాహాలు ప్రోత్సహించి ఆనాటి సాంఘిక దురాచారాల కు వ్యతిరేకంగా పోరాడాడన్నారు. స్వయంగా తన భార్యకు విద్యను అభ్యసించడం తో పాటు మహిళ ల కోసం ప్రత్యేక విద్యాలయం ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లె అంజమ్మ సత్యనారాయణ, డిఆర్వో పాండు తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్ సిటీలో మరో రవీంద్రభారతి: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**విశ్వంభర, మాదాపూర్:** హైదరాబాద్ నగరంలో ఉన్న రవీంద్రభారతి తరహాలో హైటెక్ సిటీ ప్రాంతంలో మరో సాంస్కృతిక కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తోంది. సుమారు రూ.23 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ కేంద్రం నిర్మాణ పనులను కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐటీ కారిడార్ విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంత కళాకారులు, ప్రజలకు అందుబాటులో ఉండేలా మాదాపూర్‌లోని సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్ సెంటర్ (సీసీఆర్‌టీ) ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వం అత్యాధునిక కల్చరల్ సెంటర్‌ను నిర్మిస్తోందని చెప్పారు. తాను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మంజూరు చేయించామని అన్నారు. ఇప్పటికే 60 నుంచి 70 శాతం పనులు పూర్తయ్యాయి.. డిసెంబర్ నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అవసరమైతే అదనపు నిధులు మంజూరు చేయించి.. అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతామన్నారు.

# వెండి, బంగారంతో చీర.. సిరిసిల్ల చేనేత కళాకారుడికి కేటీఆర్ అభినందన



విశ్వంభర, సిరిసిల్ల : సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ మరోసారి తన అద్భుత సృష్టితో అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త ఆర్డర్‌పై బంగారం, వెండి వినియోగించి రూపొందించిన పట్టు చీర రూపొందించారు. రెండు గ్రాముల బంగారం, రెండు గ్రాముల వెండితో ఈ చీరను నేయడం ప్రత్యేకత.. చీరలో పువ్వు డిజైన్, బార్డర్, ప్రాంతంలో బంగారం, వెండి, జరితో కలిపి నేసినట్లు ఆయన చెప్పారు. చీర ధరిస్తే బంగారం కాంతివంతంగా కనిపించి ఆకట్టుకుందని వివరించారు. ఐదున్నర మీటర్ల పొడవు, 48 ఇంచుల వెడల్పు ఉన్న ఈ చీరను రూపొందించేందుకు 25 రోజులు శ్రమించినట్లు వివరించారు. మొత్తంగా రూ.85 వేలు వెచ్చించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ శనివారం ఈ పట్టు చీరను ఆవిష్కరించి అభినందించారు. మరిన్ని అద్భుత ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని, సిరిసిల్ల ఖ్యాతిని పెంచాలని ఆకాంక్షించారు.

# రాహుల్‌తో మోడీ మాటామంతి

విశ్వంభర, నేషనల్ బ్యూరో: పార్లమెంట్ ప్రాంగణంలో శనివారం ఉదయం ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఎప్పుడూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకొనే ప్రధానమంత్రి మోదీ– కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీతో కొద్దిసేపు ముచ్చటించారు. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. జ్యోతిబా పులే 200వ జయంతి సందర్భంగా నివాళులర్పించేందుకు రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు నాయకులు పార్లమెంట్ ప్రాంగణంలోని ప్రేరణా స్థల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభాపక్ష నేత జేపీనడ్డా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర నేతలను మోదీ (ృవీ వీశీఱ) పలకరించి, ముందుకువెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. భాజపా, కాంగ్రెస్ పార్టీలు ఒకదానిపై ఒకటి తీవ్ర విమర్శలు చేసుకుంటున్న ఈ సమయంలో వీరిమధ్య చోటుచేసుకున్న ఈ చిన్నపాటి సంభాషణ ఆకట్టుకుంటోంది.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు బహుముఖ వ్యూహం

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** ఈనెల 23న తమిళనాడులో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు బహుముఖ వ్యూహం రూపొందిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందుకు అనుసరించాల్సిన విధి విధానాలను రూపొందించి ఎన్నికల బరిలో విజయం సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించినట్లుగా ఆయన వెల్లడించారు. శనివారం చెన్నైలో నియోజకవర్గ స్థాయి పార్టీ పరిశీలకులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశమయ్యారు. ఉత్తమ్ కుమార్ రెడ్డిని తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సీనియర్ పరిశీలకుడిగా, స్టార్ క్యాంపెయినర్‌గా నియమిస్తూ ఇటీవల పార్టీ అధిష్ఠానం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచార వ్యూహం, సమన్వయంతో పాటు పార్టీ సంస్థాగత పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలపై తనతో పాటు ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన ముఖుల్ వాస్నిక్, ఖాజా మోహినోద్దీన్ లతో కలసి సమీక్షించినట్లుగా ఆయన తెలిపారు. డీఎంకేతో పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అవసరమైన మార్గదర్శనం గురించి నియోజకవర్గ స్థాయి పరిశీలకులతో చర్చించానని మంత్రి ఉత్తమ్?తెలిపారు. నియోజకవర్గ పార్టీ యంత్రాంగాన్ని రాష్ట్ర స్థాయి నాయకత్వంతో సమన్వయం చేయడం, క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లుగా ఆయన వెల్లడించారు.

# ఓబీసీ మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** తెలంగాణలో బీసీలకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం ఉత్తర్ ప్రదేశ్ లక్నోలోని ఇందిరా గాంధీ ప్రతిష్టాన్‌లో కాంగ్రెస్ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. తెలంగాణలో కుల గణన నిర్వహించినందుకు, బలహీన వర్గాల సంక్షేమానికి , అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు గాను మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఏఐసీసీ ఓబీసీ సెల్ నేతలు సత్కరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాజకీయ, విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి శాసనసభలో తీర్మానం చేశామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. తెలంగాణ తరహాలోనే దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఓబీసీ సెల్‌ను యూపీలో బలోపేతం చేసేందుకు, ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ వాటాకు కేంద్రాన్ని నిలదీసేందుకు ఈ సదస్సును నిర్వహించినట్లుగా నిర్వహాకులు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ పాలన, సామాజిక న్యాయానికి చేసిన కుల గణనపై నేతలు చర్చించారు. ఈ కార్యక్రమంలో చత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్, యూపీ పీసీసీ చీఫ్ అజయ్ రాయ్ తదితర సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# బెంగాల్‌లో మార్పునకు ట్రైలర్ ఇదే..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా బంగాళదుంప రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు సంవత్సరానికి రూ.9,000 అందిస్తామని తెలిపారు. అదనంగా పంటలకు కనీస మద్దతు ధర, అగ్రో ఇండస్ట్రీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అక్రమ చొరబాట్ల అంశంపై కూడా మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశంలోకి అక్రమంగా వచ్చిన వారిని వెనక్కి పంపిస్తామని హెచ్చరించారు. అలాగే వారికి సహకరించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. "చొరబాటుదారులు తమ సామాను సర్దుకుని వెళ్లిపోవాల్సిన సమయం వచ్చింది" అని వ్యాఖ్యానించారు. సీఏఏ (పౌరసత్వ సవరణ చట్టం) అంశాన్ని ప్రస్తావిస్తూ, మటువా, నమశూద్ర వంటి శరణార్థి వర్గాలకు పౌరసత్వం కల్పనను వేగవంతం చేస్తామని మోదీ హామీ ఇచ్చారు. వారు ఎవరి దయపై కాకుండా రాజ్యాంగ పరిరక్షణలో ఉన్నారని స్పష్టం చేశారు. ఇక దేశంలోని ఇతర రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్‌ను ప్రస్తావిస్తూ, అసోం, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అధిక శాతం ఓటింగ్ నమోదైందని తెలిపారు. ముఖ్యంగా మహిళల భారీగా పాల్గొనడం బీజేపీకి అనుకూలంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో బీహార్, మహారాష్ట్ర, హర్యానాల్లో కూడా ఇదే ట్రెండ్ కనిపించిందని గుర్తుచేశారు. యువతకు ఉద్యోగ అవకాశాల విషయంలో కూడా హామీలు ఇచ్చిన ప్రధాని, వయోపరిమితి కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన వారికి ప్రత్యేక సడలింపులు ఇస్తామని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 7వ వేతన సంఘం అమలు చేస్తామని చెప్పారు. ఆరోగ్య రంగంలో కూడా కీలక ప్రకటన చేస్తూ, బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తామని మోదీ పేర్కొన్నారు. మొదటి కేబినెట్ సమావేశంలోనే ఈ నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మొత్తంగా చూస్తే, టీఎంసీ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు, సంక్షేమ హామీలు, చొరబాట్లపై కఠిన వైఖరి వంటి అంశాలతో మోదీ ప్రసంగం రాజకీయంగా ఉత్కంఠ రేపింది. ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరగనున్న పోలింగ్‌కు ముందు ఈ వ్యాఖ్యలు ఎన్నికల సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశముంది.

# కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

అంతటితో ఆగకుండా బీసీలకు ఉప కోటా వచ్చే వరకు పోరాడుదామన్నారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో మహిళ రిజర్వేషన్ బిల్లుపై పార్లమెంట్ లో చర్చ జరగనున్న నేపథ్యంలో అవసరమైతే ఢిల్లీకి వెళ్తామని చెప్పారు. బీసీ కోటా కోసం అన్ని పార్టీల నాయకులతో మాట్లాడుతామని అన్నారు. అధికార బలం ఉందని బీసీ కోటా లేకుండా బిల్లు పాస్ చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని హెచ్చరించారు. బీసీ కోటా వచ్చే వరకు జాగృతి పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేయాల్సిన పూలే విగ్రహం విషయంలో ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని జాగృతి డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాము అసెంబ్లీ ఆవరణలో విగ్రహం ఏర్పాటు చేయాలని కోరితే ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈనెల 14న అంబేద్కర్ జయంతి రోజు నాటికైనా పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పూలే ఆశయాల సాధన కోసం అహర్నిశలు పనిచేయటమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చిన సరే వెన్ను చూపకుండా పోరాడిన త్యాగధనులు పూలేనని చెప్పారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్లను రెగ్యులర్ చేయాలని తమ డిమాండ్ల సాధన కోసం కొత్తగూడెంలో ధర్నా చేస్తున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకునే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. వారికి మద్దతుగా రాష్ట్రంలోని ఆర్టిజన్లంతా కొత్తగూడెంలో చేస్తున్న ధర్నాలో జాగృతి నాయకులుగా కూడా పాల్గొంటారని తెలిపారు.

# జీసీసీల గమ్యస్థానంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

ఉండే అద్దెలు ప్రముఖ కంపెనీలని ఆకర్షిస్తున్నాయని ఆయన తెలిపారు. న్యూయార్క్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే పికో టెక్నాలజి సంస్థప్రతినిధులు శనివారం బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు. రోడ్లు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఫైనాన్సియల్ మార్కెట్?కు సంబంధించిన సేవలు అందించే పికో టెక్నోలజీ సంస్థ పికో టెక్నాలజీ ఇండియా అనుబంధ కంపెనీ ద్వారా ఇక్కడ జీసీసీ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ సందర్భంగా ఇక్కడి అవకాశాలు, మౌలిక వసతుల గురించి శ్రీధర్ బాబు వారికి వివరించారు. రానున్న 5–10 సంవత్సరాలు, తర్వాత 20 సంవత్సరాల అవసరాలకు తగిన విధంగా మౌలిక సదుపాయాలు మెరుగు పర్చేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. బెంగళూరు, ముంబాయి నగరాలతో పోలిస్తే ఇక్కడ ఆఫీసు స్థలాల ఆక్యుపెన్సీ 73 శాతం ఉందని చెప్పారు. ముంబయిలో అది 52 శాతం మాత్రమేనని తెలిపారు. బెంగళూరు, ముంబయి మెట్రో నగరాల్లో ట్రాఫిక్, వాయు కాలుష్యం ప్రధాన సమస్యలుగా మారినందున ఐటి సంస్థలు, జీసీసీలు హైదరాబాద్ కు తరలి వస్తున్నాయని తెలిపారు.

రహదారుల అభివృద్ధికి భారీగా నిధులు: కోమటిరెడ్డి..

ఇప్పుడున్న నెహ్రూ రింగ్ రోడ్డుకు 30 కిలో వెలుపల రీజనల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నట్టు ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. దానికి అనుబంధంగా రేడియల్ రోడ్లు ఏర్పాటవుతున్నాయిని వివరించారు. రింగ్ రోడ్ల పక్కన రైలు మార్గాన్ని కూడా ఏర్పాటు చేసి రవాణా సదుపాయాలను ప్రపంచంలోని పెద్ద నగరాలను తలదన్నేలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. హయత్ నగర్– ఎల్బీనగర్ ల మధ్య డబుల్ డెక్కర్ రోడ్డు నిర్మిస్తున్నట్టు వివరించారు. కింది రోడ్డు స్థానిక ట్రాఫిక్ అవసరాలకు వినియోగిస్తామని పైన ఉండే రెండు అందు అంతస్థుల రోడ్లు నగరం నుంచి వెలుపలకు, లోపలకి వచ్చే వాహనాల కోసం ప్రత్యేకిస్తామని చెప్పారు. నాగపూర్ తర్వాత డబుల్ డెక్కర్ రోడ్లు నిర్మిస్తున్న నగరం ఇదేనని అన్నారు. రెండు నెలల్లో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పికో టెక్నాలజీ వ్యవస్థాపక సిఇఓ జారొడ్ యుస్టర్ , పికో ఇండియా సిఇఓ హరి కోదండరామన్, డైరెక్టర్ సీతారాం తదితరులు పాల్గొన్నారు,

# కేశవ స్ఫూర్తి మందిరాన్ని ప్రారంభించిన మోహన్ భాగవత్

(మొదటి పేజీ తరువాయి)

మందిర నిర్మాణం కోసం 35 ఏళ్ల క్రితం బీజం పడింది. ఈ మందిరాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరం. భరతమాత విముక్తి కోసం హెడ్గేవార్ సంఘ్ ఏర్పాటు చేశారు. ఆయన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. హిందూ సమాజంలో ఐక్యత కోసం జీవితాన్ని ధారపోసిన వ్యక్తి. ఆర్ఎస్ఎస్ ఎవరికీ వ్యతిరేకంగా ఏర్పడిన సంస్థ కాదు. కందకుర్తి దేశానికి స్ఫూర్తి కేంద్రంగా మారింది. ప్రతి భారత పౌరుడు కందకుర్తిని సందర్శించి స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉంది" అని అన్నారు.